క్లుప్తంగా

మతరాజ్య స్థాపనను అడ్డుకోవాలి

సత్తుపల్లిటౌన్: లౌకిక ప్రజాస్వామిక విలువలను తుంగలోకి తొక్కుతూ మతరాజ్యస్థాపనకు ప్రయత్నిస్తున్న బీజేపీని ఓడించాలని మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం సత్తుపల్లి మండలం సత్యంపేటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తూ.. రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటుందని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి తాటి రాజు, నాయకులు ఎ.వెంకన్న, గంటా శ్రీను, లాజర్, శరత్, వెంకటేష్, రాఘవులు, ప్రసాద్, భాస్కర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం



ర్యాంకులు సాధించిన విద్యార్థులను సన్మానిస్తున్న టీజీఎస్ యాజమాన్యం

కల్లూరు: కల్లూరులోని తెలంగాణ గ్రామర్ పాఠశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం స్టేట్ ర్యాంక్ సాధించిన ఇరువురు విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. బైపీసీ ఫస్ట్ ఇయర్‌లో ఎస్‌కే సన 435/440 మార్కులు సాధించింది. కె.గోవర్ధన్ ఎంపీసీ 467/470 మార్కులు సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో టీజీఎస్ చైర్మన్ ఎస్‌కే జానిమియా, వైస్ చైర్మన్ పసుమర్తి చందర్‌రావులు వారికి శాలువాలతో సత్కరించి రూ.10 వేలు చొప్పున పారితోషకం అందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆర్.రంజిత్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ కేశవరావు, పాఠశాల హెచ్‌ఎం ఇందిరా, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



బజార్‌ను అభినందిస్తున్న బిషప్ ప్రకాష్

తల్లాడ: మండలంలోని కుర్నవల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పునీత చిన్న తేరోజమ్మ చర్చి నిర్మాణానికి ఇన్నావా కంపెనీ అధినేత ఎక్కిరాల బజార్ శనివారం రూ.2,00,116లు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన తల్లిదండ్రులైన ఎక్కిరాల ప్రసాద్, వెంకటనరసమ్మ జ్ఞాపకార్థం చర్చి నిర్మాణానికి ఆర్థిక సాయం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్కిరాల బజార్‌ను బిషప్ ఆఫ్ ఖమ్మ డీడీ సగలి ప్రకాష్, చర్చి ప్రావిన్సియల్ సుపీరియర్ పసల జోజప్ప, చర్చి ఫాదర్ సీహెచ్ కిరణ్‌కుమార్‌లు సన్మానించారు.

నియామకం..

కల్లూరురూరల్: హ్యూమన్‌రైట్స్ కల్లూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కువ్వారపు విజయరావు నియమితులైనారు. శనివారం కల్లూరులో హ్యూమన్‌రైట్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు బి.దాసు, తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఇనుముల రుక్మిని పాల్గొని విజయరావును ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళితులు, గిరిజనులు, మైనార్టీలు, అణగారిన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

రాజీనామా

సత్తుపల్లిరూరల్: మండలంలోని యాతాలకుంట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మోదుగు లక్ష్మీనారాయణ శనివారం ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు బి.చెన్నకేశవులు, బొల్లెపోగు గోపాలకృష్ణ, మర్కాల బాలకృష్ణ, మోదుగు రాంప్రసాద్, బొల్లెపోగు ప్రశాంత్, మిరియాల బాలకృష్ణ, వినోద్, మర్కాల నాగరాజు, నారపోగు కృష్ణ, పిల్లి శ్యామ్‌కుమార్‌లు కూడా రాజీనామా చేశారు. ఈ సందర్భంగా మోదుగు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డికి మా మద్ధతు తెలుపుతున్నట్లు తెలిపారు.

దేవరపల్లి ప్రవీణ్..

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి మున్సిపాలిటీ రెండో వార్డు కౌన్సిలర్ దేవరపల్లి ప్రవీణ్ బీఆర్ఎస్ పార్టీకి శనివారం రాజీనామా చేశారు. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్‌కు తన రాజీనామా లేఖ పంపించారు.

మహిళ అదృశ్యం

చింతకాని: మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన ఓ మహిళ అదృశ్యమైనట్లు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శనివారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహిళ ఈనెల 7వ తేదీ నుంచి కనిపించటం లేదని ఆమె భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై నాగుల్ మీరా కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

ఉచితంగా మజ్జిగ పంపిణీ

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి ఆర్టీసీ బస్టాండ్‌లో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యాన శనివారం ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఆర్టీసీ డీఎం యు.రాజ్యలక్ష్మి ప్రారంభించారు. ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటరామారావు, అనురాధ, నర్సింహారావు, తనూజ పాల్గొన్నారు.

ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి



సత్తుపల్లిలోని మహిళా ఆదర్శ పోలింగ్ కేంద్రం



పోలింగ్ సామగ్రిని సిద్ధం చేస్తున్న సిబ్బంది

- ప్రత్యేక పోలింగ్ కేంద్రాలు ముస్తాబు
- డిస్ట్రిబ్యూషన్ కేంద్రం సిద్ధం

సత్తుపల్లిటౌన్: పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. సత్తుపల్లి నియోజకవర్గంలో పోలింగ్ నిర్వాహణకు పటిష్ట ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గంలోని 294 పోలింగ్ కేంద్రాల్లో ఈ నెల 13వ తేదీన ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగే పోలింగ్ కోసం అధికార యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది.

మహిళలు, యువత, దివ్యాంగుల కోసం..

పోలింగ్ శాతం పెంచటమే లక్ష్యంగా ఎన్నికల సంఘం అవగాహన కల్పించటమే కాకుండా అన్ని సదుపాయాలతో పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. ప్రత్యేకంగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. మహిళలు, యువత, దివ్యాంగులకు వేర్వేరుగా ప్రత్యేకతలతో పోలింగ్ కేంద్రాలలో జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యాన సిద్ధం చేశారు.

ప్రత్యేక కేంద్రాలు ఇవే..

మహిళా పోలింగ్ అధికారులే మహిళా పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించనున్నారు. తల్లాడ జెడ్పీహైస్కూల్, కల్లూరు మండలం నారాయణపురం ఎంపీపీఎస్ పాఠశాల, వీఎం.బంజరు హైస్కూల్, సత్తుపల్లిలోని జెడ్పీ హైస్కూల్, వేంసూరు జెడ్పీ హైస్కూల్‌లో మహిళా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ సిబ్బంది నుంచి అధికారుల వరకు అందరు యువకులే నిర్వహించనున్న పోలింగ్ కేంద్రాలను యువ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సత్తుపల్లి మండలం గౌరిగూడెం(216 పోలింగ్ కేంద్రం) సిద్ధం చేశారు. అదే విధంగా దివ్యాంగుల కోసం కిష్టారం జెడ్పీ స్కూల్(203 పోలింగ్ కేంద్రం) ప్రత్యేకంగా కేటాయించారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు..

క్యూలైన్‌లో నీడ, తాగునీరు, దివ్యాంగులు, వయోవృద్ధుల కోసం ట్రై సైకిళ్లు వంటి సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో నాలుగు ఫ్యాన్లు, నాలుగు ట్యూబ్‌లైట్లు, కూల్ వాటర్, టాయిలెట్స్ సదుపాయాలు, ఫర్నీచర్, సిబ్బందికి భోజన వసతితో పాటు నిరంతర వెబ్ కాస్టింగ్ అందుబాటులో ఉంటాయి.

నియోజకవర్గాల వారీగా పోలింగ్ కేంద్రాలు..

నియోజకవర్గం	పోలింగ్ కేంద్రాలు	మొత్తం ఓటర్లు
సత్తుపల్లి	294	2,43,943
మధిర	268	2,22,160
వైరా	252	1,93,389

ప్రశాంతంగా పోలింగ్ నిర్వహిస్తాం..



వైరా నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు చేశాం. 252 పోలింగ్ కేంద్రాల్లో బందోబస్తు ఏర్పాటుచేయడమే కాక 30 సమస్యాత్మక కేంద్రాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటుచేస్తాం. నియోజకవర్గంలోని ప్రతీ మండలంలో ఒక మహిళా పోలింగ్‌కేంద్రం ఉంటుంది. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తున్నందున ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలి.

– బి.సత్యప్రసాద్, అదనపు కలెక్టర్

అన్ని ఏర్పాట్లు చేశాం..



ఈ నెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం సత్తుపల్లి నియోజకవర్గంలో పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేశాం. ఇప్పటి వరకు సీ–విజిల్‌కు ఏడు ఫిర్యాదులు వచ్చాయి. 28 రూట్లు ఏర్పాటు చేసి 28 మంది సెక్టార్ ఆఫీసర్ల పర్యవేక్షణతో పంపిణీ చేస్తాం. పోలింగ్ అనంతరం ఖమ్మం రిసెప్షన్ సెంటర్‌కు పోలింగ్ సామగ్రి తరలిస్తాం.

– సీహెచ్ రాజేంద్రగౌడ్, సహాయ ఎన్నికల అధికారి, సత్తుపల్లి

వైరా నియోజకవర్గంలో..



పోలీసులకు సూచనలు చేస్తున్న ఏసీపీ రెహమాన్

వైరా: లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి వైరా నియోజకవర్గంలో 252 పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా అధికారులు ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో 252 మంది పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు విధులకు హాజరుకానుండగా.. 23 రూట్లలో 23 మంది సెక్టార్ అధికారులతో పాటుగా 500 మంది పోలీస్ సిబ్బంది విధులకు హాజరవుతారు. ఇందులో ఇద్దరు ఏసీపీలు, ఆరుగురు సీఐలు, ఎనిమిది మంది ఎస్ఐలు, 19 మంది ఆర్ ఎస్ఐలు, 100 మంది ఏఆర్ పోలీసులే కాక 32 మంది ఏఎస్ఐలు, 250 మంది కానిస్టేబుళ్లు, 65 మందిహోంగార్డులు, ఐదుగురు మహిళా పోలీసులు, ఏఆర్ సిబ్బంది మరో 30 మంది విధులు నిర్వర్తిస్తారు. కాగా, ఉద్యోగులకు పోలింగ్ సామగ్రి పంపిణీ కోసం వైరాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రాంగణంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాటుచేశారు. ఈమేరకు బందోబస్తు కోసం నియమించిన పోలీసులతో వైరా ఏసీపీ రెహమాన్ సమావేశమై సూచనలు చేశారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఏర్పాటు..



సత్తుపల్లిలో సిద్ధమైన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం

స్థానిక జ్యోతి నిలయం పాఠశాలలో పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం నియోజకవర్గంలోని 1,441 పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామగ్రిని పంపిణీ చేసి ప్రత్యేక వాహనాల్లో పోలీస్ బందోబస్తుతో పోలింగ్ కేంద్రాలకు తరలిస్తారు.

కాంగ్రెస్‌తోనే ఆర్యవైశ్యుల అభివృద్ధి

– ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం..



మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి, పక్కన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, నాయకులు

వైరా: తెలంగాణలో ఆర్యవైశ్యుల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ తెలిపారు. శనివారం వైరాలోని ఆర్యవైశ్య కల్యాణ మండపంలో డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనంలో వారు పాల్గొని మాట్లాడారు. గాంధీ కాలం నుంచే ఆర్యవైశ్యులంతా కాంగ్రెస్‌కు మద్దతుగా పని చేశారన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు తెలంగాణకు చేసిందేమి లేదన్నారు. ఈ ఎన్నికల్లో మోదీని గద్దె దించాలన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు.. మాకు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీకి, ఖమ్మం ఎంపీ పోటీ చేస్తున్న రఘురాంరెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. పార్టీ ఆర్యవైశ్యులను ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగేలా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు మిట్టపల్లి రాఘవరావు, కొప్పురావూరి వెంకటకృష్ణ, అనమోలు కృష్ణార్జునరావు, కట్ల రంగారావు, కమర్తపు నాగేశ్వరరావు, నాయకులు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, బాణోత్ విజయాబాయి, ముదిరెడ్డి నిరంజన్‌రెడ్డి, సీపీఎం వైరా డివిజన్ ఇంఛార్జి భూక్యా వీరభద్రం, అంబేడ్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లింగాలరవి కుమార్, కొణతం ఉమాశంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

సత్తుపల్లిరూరల్: పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి పిలుపునిచ్చారు. సత్తుపల్లి మండలం కొత్తూరు, రుద్రాక్షపల్లి, బుగ్గపాడు గ్రామాలలో శనివారం జరిగిన సభలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమౌతుందన్నారు. కార్యక్రమంలో కొప్పుల రవీందర్‌రెడ్డి, గొర్లమారి రామ్మోహన్‌రెడ్డి, దేశిరెడ్డి వెంకట్రామిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, మేకా సతీష్‌రెడ్డి, కేశవరెడ్డి, తుమ్మూరు రవీందర్‌బాబు, రాంబాబు, బత్తుల భరత్, ఒగ్గు భూపతిరెడ్డి, దామోదర్ హసావత్ నాగజ్యోతి, దారావత్ రామారావు, కృష్ణ, వెంకటేశ్వరరావు, అర్జున్ పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: రఘురాంరెడ్డిని గెలిపించాలని కిసాన్ ఖేత్ జిల్లా కమిటీ అధ్యక్షుడు మొక్క శేఖర్ గౌడ్, జిల్లా నాయకుడు నల్లమల వెంకటేశ్వరరావు, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి, పీసీసీ మెంబర్ ప్రతాపరెడ్డి, మండల కమిటీ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డిలు కోరారు. శనివారం మండలంలోని రాజులదేవరపాడు గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, నాగిరెడ్డి, నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, నరసింహారావు, త్రివేణి, కృష్ణారావు, రాజీవ్‌గాంధీ, పిచ్చిరెడ్డి, వెంకట్రామిరెడ్డి, శ్రీనివాసరావు, బాబురావు, తిరపతిరావు, అయ్యప్పరెడ్డి, సాంబయ్య, వెంకటేశ్వరెడ్డి, పుల్లారెడ్డి తదితరులున్నారు.

మతతత్వ బీజేపీని ఓడించాలి..

బోనకల్: మతతత్వ బీజేపీని ఓడించాలని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు విమర్శించారు. మండల కేంద్రంలో శనివారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశ సమగ్రత కోసం కాంగ్రెస్‌కు మద్దతివ్వాలన్నారు. బీజేపీ విధానాలు దేశానికి ప్రమాదకరమన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యుడు తోట రామాంజనేయులు, తూము రోషన్‌కుమార్, జక్కుల రామారావు, పారుపల్లి నరసింహారావు, ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు.

రఘురాంరెడ్డి గెలుపునకు ప్రచారం



నేరడలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్, సీపీఐ నాయకులు

చింతకాని: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని గెలిపించాలని కాంగ్రెస్, సీపీఐ నాయకులు సూచించారు. మండల పరిధిలోని నేరడ గ్రామంలో కాంగ్రెస్, సీపీఐ నాయకులు శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీపీఐ, సీపీఎం మద్దతుతో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి దూసరి గోపాలరావు, కాంగ్రెస్ నాయకులు మందడపు శ్రీను, మంకెన నాగేశ్వరరావు, నున్నా నాగయ్య, సీపీఐ నాయకులు షేక్ దస్తగిరి, గోగుల ఆది, కోట నాగేశ్వరరావు, బుచ్చాలు, షేక్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

ఏన్కూరు: మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, గార్లఒడ్డు దేవస్థానం చైర్మన్ భూక్య చందులాల్ శనివారం ఖమ్మంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చందులాల్ నాయక్‌తో పాటు కోనాయిపాలెం, జన్నారం ఎస్టీ కాలనీలకు చెందిన మాజీ ఎంపీటీసీ, సర్పంచులు, సుమారు 40 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ భూక్య సాజీ, మాజీ సర్పంచ్ లకావత్ దుద్యా, ఎంపీటీసీ మహేష్‌కుమార్, చింతల నర్సింహారావు, హరిసింగ్ పాల్గొన్నారు.

తక్కెళ్లపాడులో 80 కుటుంబాలు..

ఎర్రుపాలెం: మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో శనివారం గ్రామానికి చెందిన 80 కుటుంబాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి, పీసీసీ మెంబర్ ప్రతాప్‌రెడ్డిలు పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుందరమ్మ కోటేశ్వరరావు, ఎంపీటీసీ యశోద, మాజీ ఎంపీటీసీలు అక్కమ్మ, చిన్న లక్ష్మారెడ్డి, నాయకులు నాగిరెడ్డి, ఓబయ్య, నర్సింహారావు, కృష్ణారావు, శ్రీనివాసరెడ్డి, రాజీవ్‌గాంధీ, రామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రవీణ్‌కుమార్, ప్రసాద్, పుల్లారావు, రమేష్, సుమంత్, పవన్, కమలాకర్, రాజేష్, తదితరులున్నారు.

సీపీఐలోకి..

చింతకాని: మండలంలోని చిన్నమండవ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు రాచకొండ అంజయ్య తన అనుచరులతో సీపీఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సమక్షంలో శనివారం సీపీఐలోకి చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు రవీంద్రబాబు, రామాంజనేయులు, మండల కార్యదర్శి మల్లికార్జున్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన ఓటరు చైతన్య యాత్ర

కల్లూరురూరల్: ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని చెన్నూరు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు దంతాల సుధాకర్ అన్నారు. ఆయన మండలంలో గత 18 రోజులుగా చేపట్టిన ఓటర్ చైతన్యయాత్ర శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలోఎంపీడీఓ చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇదో రకం రాజకీయం..!

- కాంగ్రెస్ పార్టీలో చేరకుండానే ప్రచారాలు, మద్దతు
- లీడర్ స్థాయి వ్యక్తులకు పార్టీలో నో చాన్స్
- స్థానిక నాయకత్వం సహకారం ఎంతవరకు ఉంటుందో..?



మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి మద్దతు ప్రకటిస్తున్న కౌన్సిలర్లు

సత్తుపల్లి: పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సమయం సమీపిస్తుండడంతో రాజకీయం రసకందాయంలో పడింది. లీడర్ స్థాయి వ్యక్తులను చేర్చుకోబోమని.. కార్యకర్త స్థాయి కేడర్‌ను చేర్చుకుంటూ ద్విముఖ వ్యూహంతో ముందుకు వెళ్తుండడంతో కొందరికి అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరికలకు బ్రేక్ పడింది. అప్పటి నుంచి బీఆర్ఎస్ పార్టీలో అంటీ ముట్టనట్టుగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించక పోవడంతో కొత్త పంథా తెరపైకి రావడం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశమైంది. బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ.. ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డికి భేషరతుగా మద్దతు ఇస్తున్నట్లు నేతల ప్రకటనలతో రాజకీయం రసవత్తరంగా మారింది. ఎంపీటీసీ సంఘం జిల్లా కార్యదర్శి తుంబూరు కృష్ణారెడ్డి, జగ్గవరపు సంజీవరెడ్డి, సత్తుపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు మట్టా ప్రసాద్, వేములపల్లి పుష్పలత, దేవరపల్లి ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ వేములపల్లి మధు, మాజీ ఎంపీటీసీ దాసరి శ్రీదర్‌రెడ్డి ఈ తరహాలోనే రాజీనామాలు చేసి కాంగ్రెస్‌కు ప్రచారం చేయడం ఇదో రకం రాజకీయంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. మరికొందరు నియోజకవర్గంలోని నేతలు ఇదే దారిలో అధికార పార్టీలో చేరేందుకు సన్నాహాలు చేసుకుంటున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. కాగా, కాంగ్రెస్ పార్టీలో చేరికకు స్థానిక నాయకత్వం ఎంతవరకు కలుపుకుపోతుందో రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది.

మున్సిపాలిటీలో మారిన బలబలాలు..

సత్తుపల్లి మున్సిపాలిటీలో 23 మంది కౌన్సిలర్లకు 23 మంది బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. అసెంబ్లీ ఎన్నికల సమయాన ఐదుగురు కౌన్సిలర్లు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇటీవల మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో ఎండీ సలీమా ఖాతూన్, కంటే నాగలక్ష్మిలు కాంగ్రెస్‌లో చేరారు. రఘురాంరెడ్డి మద్దతుగా మట్టా ప్రసాద్, వేముపల్లి పుష్పలత, దేవరపల్లి ప్రవీణ్ బీఆర్ఎస్‌కు రాజీనామా చేయడంతో కాంగ్రెస్ పార్టీ బలం 10కి చేరింది. మరో నలుగురు కౌన్సిలర్లు హస్తం గూటికి చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. అయితే బీఆర్ఎస్ పార్టీలో ఉన్న ఓ ముఖ్యనేతకు మున్సిపల్ చైర్మన్ పదవి ఇస్తాం.. కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఆహ్వానం అందినట్టు ప్రచారం జరుగుతుంది. పార్లమెంట్ ఎన్నికల తర్వాత మున్సిపల్ రాజకీయం మరింత రంజుగా తయారయ్యే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

టీడీపీ శ్రేణుల తలోదారి..

సత్తుపల్లి నియోజకవర్గంలో అంతంత మాత్రంగా ఉన్న టీడీపీ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓ వర్గం, మరో వర్గం కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తూ టీడీపీ జెండాలతో తెలుగు తమ్ముళ్లు తలోదారి చూసుకున్నారు. సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 2009, 2014, 2018 వరకు టీడీపీ వరుసగా మూడుసార్లు విజయం సాధించింది. 2019లో సండ్ర వెంకటవీరయ్య టీడీపీని వీడటంతో ఆ పార్టీ మనుగడే ప్రశ్నార్థకంగా మారింది. 2023 ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయకపోవడంతో అప్పట్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చింది. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల్లో తెలుగు తమ్ముళ్లు వర్గ విభేదాలతో తలోదారి చూసుకోవడం చర్చానీయాంశమైంది.

బందోబస్తు సమర్థవంతంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న ఏఎస్పీ అవినాష్ కుమార్

మధిర: లోక్‌సభ ఎన్నికల సందర్భంగా అవాంఛనీయ ఘటనలు జరగకుండా సమర్థవంతంగా బందోబస్తు నిర్వహించాలని ఖమ్మం ఏఎస్పీ అవినాష్‌కుమార్ సూచించారు. మధిర నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వర్తించనున్న పోలీస్ సిబ్బందితో శనివారం ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ ఉదయం 7నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుండగా.. కేంద్రాల వద్ద, పరిసరాల్లో బందోబస్తు నిర్వహించాలని, ఓటర్లకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. ఇదేసమయాన ఓటర్లతో మర్యాదగా ప్రవర్తించాలని, బూత్‌లో ఉన్న అధికారి సూచన మేరకు బందోబస్తు కల్పించాలని చెప్పారు. ఈ సమావేశంలో మధిర సీఐ మధు, సీఐ శ్రీధర్, అంజన్‌రావు, ఆర్ఐ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

40శాతం బొగ్గు లోడింగ్ ఇవ్వాలి



సత్తుపల్లి రింగ్‌సెంటర్‌లో నిరసన తెలుపుతున్న లారీ యజమానులు

సత్తుపల్లి: సత్తుపల్లి, కిష్టారంలోని లారీలకు జేవీఆర్ ఓసీ, కిష్టారం ఓసీల నుంచి కనీసం 40శాతం నాణ్యమైన బొగ్గును లోడింగ్ ఇవ్వాలని లారీ యజమానులు కోరారు. ఈ మేరకు సత్తుపల్లి, కిష్టారం దిలారీఅండ్ టిప్పర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సత్తుపల్లి రింగ్‌సెంటర్‌లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక లారీలు వివిధ కంపెనీలకు బొగ్గు రవాణా చేసుకుంటూ జీవనం గడుపుతున్నామని, లారీలకు లోడింగ్ చేసే బొగ్గు కనీసం 40శాతం నాణ్యమైనది ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.కోటిరెడ్డి, కె.వెంకట్, ఎండి అబ్దుల్ రెహమాన్, జిన్నాభాయ్, వెలికాల చెన్నాచారి, పీఎల్ ప్రసాద్, క్రాంతిరెడ్డి, పానెం వెంకటేశ్వరరావు, దాస్, వాడపల్లి సుందర్, ఏఆర్ రెహమాన్, అన్వర్, లియాక్, నజీర్‌బాబు, మారేష్, విజయ్‌కుమార్, ఎస్‌కె నాగుల్‌మీరా పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం



విరాళం అందజేస్తున్న భక్తులు

ఎర్రుపాలెం: తెలంగాణ తిరుపతిగా పేరున్న జమలాపురంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో నిత్యాన్నదానానికి ఏపీకి చెందిన భక్తులు శనివారం రూ.లక్ష విరాళం అందజేశారు. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లకు చెందిన కుర్రా అప్పారావు దంపతులు విరాళాన్ని ఈఓ జగన్మోహన్‌రావుకు అందచేసి స్వామిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ శ్రీరామచంద్రమూర్తి, సూపరింటెండెంట్ విజయకుమారి, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు. కాగా, శనివారం సందర్భంగాఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

జిల్లాలో మోదీ గాలి వీస్తుంది..



తనికెళ్ల శివాలయం వద్ద బీజేపీ కార్యకర్తలతో వినోద్‌రావు

కొణిజర్ల: ఖమ్మం జిల్లాలో ప్రధాని మోదీ గాలి వీస్తుందని ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు దిశగా పయనిస్తుందని బీజేపీ ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు అన్నారు. శనివారం కొణిజర్ల మండలంలో బీజేపీ కార్యకర్తలు నిర్వహించిన బైక్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తనికెళ్ల శివాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి బైక్ ర్యాలీని ప్రారంభించి కార్యకర్తలతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా మోదీ, బీజేపీ పట్ల ప్రజలు సానుకూలంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి బండారు నరేష్, బీజేపీ మండలాధ్యక్షుడు మల్లిఖార్జున్, వైరా అసెంబ్లీ కన్వీనర్ కోటేశ్వరరావు, నరేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి నెట్‌వర్క్: ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గెలుపు కోరుతూ ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో శనివారం పలు పట్టణాలు, మండల కేంద్రాల్లో బైక్ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కూటమికి అత్యధిక సీట్లు రావడం ఖాయమన్నారు. మూడోసారి మోదీ ప్రధాని కావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమాలల్లో టీడీపీ, బీజేపీ, జనసేన, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

నామను గెలిపించాలని ప్రచారం

తల్లాడ/వైరారూరల్/ముదిగొండ: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ విజయాన్ని కాంక్షిస్తూ.. నామ తనయులు పృధ్వీతేజ, భవ్యతేజ తల్లాడ మండలంలోని బాలపేట, తల్లాడ గ్రామాలతో పాటుగా వైరాలోని విప్పలమడక గ్రామంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రతీ ఒక్కరూ కారు గుర్తుపై ఓటే వేసి గెలిపించాలన్నారు. అనంతరం కేజీ సిరిపురం గ్రామంలో తండ్రి గెలుపు కోసం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా ముదిగొండ మండలం చిరుమర్రిలో నామ చిన్న కోడలు మనోజ్ఞ ప్రచారం నిర్వహించారు. ఉపాధి కూలీలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసరావు, బాలపేట మాజీ సర్పంచ్ నరసింహారావు, శ్రీనివాసరావు, సందీప్, శ్రీనివాసరెడ్డి, కృష్ణారావు, కృష్ణప్రసాద్, నామ సోదరుడి తనయుడు సాయిరాం, బీఆర్ఎస్ నాయకులు ధర్మ, నాగేశ్వరరావు, రాజేష్, పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్ మహేష్..

సత్తుపల్లిటౌన్: నామ నాగేశ్వరరావును గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ కోరారు. శనివారం పట్టణంలోని పలు వార్డుల్లో నమూనా బ్యాలెట్‌తో ఇంటింట ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో చల్లగుండ్ల కృష్ణయ్య, మిద్దే శ్రీను, బాబు పాల్గొన్నారు.